www.aksharadarbar.com
సోమవారం 01, ఏప్రిల్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :53 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

మాట తప్పిన రేవంత్ రెడ్డి

- రుణ మాఫీ చేయలే.. రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయలే
- కడియం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి
- కాంగ్రెస్ పై నిప్పులు చెరిగిన మాజీ మంత్రి హరీశ్ రావు

05



మలుపులు తిరుగుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసు

- రాజకీయ నేతల ప్రమేయంపై ఆందోళన
- రఘునందన్ రావు, కోమటిరెడ్డి డబ్బులు సీజ్
- ప్రభాకర్ రావు ఆదేశాలతోనే ట్యాపింగ్
- రాధాకిషన్ రావు రిమాండ్ రిపోర్టులో కీలక విషయాలు

02

ఫోన్ల ట్యాపింగ్ వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతున్నది. తవ్వినా కొద్ది కొత్త కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటి వరకు కొంత మంది అధికారుల పేర్లు తెరపైకి రాగా, తాజాగా ఈ వ్యవహారంలో రాజకీయ నేతల ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది. నేతల పేర్లు బయటకు వస్తే ట్యాపింగ్ కేసు ఎటు దారితీస్తుందోననే ఆందోళన వారిలో కలిగిస్తోంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏ4గా ఉన్న టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు రిమాండ్ రిపోర్టులో కీలక విషయాలు బయటపడ్డాయి. ఎస్ ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఆదేశాలతోనే ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు రాధాకిషన్ రావు పేర్కొన్నారు. భవ్య సిమెంట్ యజమాని ఆనంద్ ప్రసాద్ కు చెందిన రూ.70 లక్షలు సీజ్ చేసినట్లు అంగీకరించారు. దుబ్బాక ఉపఎన్నికల సమయంలో రఘునందన్ రావు, అతని బంధువుల వద్ద కోటి రూపాయలు పట్టుకుని సీజ్ చేసినట్లు తెలిపారు. మునుగోడు ఉపఎన్నికల్లో కోమటిరెడ్డికి సంబంధించిన రూ.3.50 కోట్లు సీజ్ చేసినట్లు వెల్లడించారు. కొందరు అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి ఇవన్నీ చేసినట్లు తెలిపారు. ఆసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం టాస్క్ ఫోర్స్ బృందం పనిచేయగా, ఈ బృందానికి మాజీ ఐఏఎస్ వాహనాలు సమకూర్చినట్లు పోలీసులు విచారణలో తెలుసుకున్నారు.

- అక్షర దర్బార్, హైదరాబాద్

టార్గెట్ కడియం..!

రాజకీయంగా ఆయన్ను ఓడించటమే లక్ష్యంగా బీఆర్ఎస్ అడుగులు

- బీఆర్ఎస్ కు మోసం చేశాడని ప్రజల్లోకి తీసుకెళ్లే పనిలో గులాబీ దళం
- వ్యూహాత్మకంగా బీఆర్ఎస్ నుంచి ముఖ్య నేతలు వెళ్లేలా చేశాడని ప్రచారం
- కడియం కాంగ్రెస్ లో చేరటంపై హస్తం పార్టీలోనూ అసంతృప్తి సెగలు
- శ్రీహరి వల్లే ఓడిపోయానన్న బీజేపీ అభ్యర్థి అరూరి
- వరంగల్ లోక్ సభ స్థానంలో ఆసక్తి రేపుతున్న పరిణామాలు

02



పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని వరంగల్ లోక్ సభ స్థానం పరిధిలో రాజకీయంగా చోటు చేసుకుంటున్న పరిణామాలు ఆసక్తి రేపుతున్నాయి. తాజాగా స్టేషన్ గణపురం ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి లక్ష్యంగా బీఆర్ఎస్ కదులుతుంది. బీఆర్ఎస్ పార్టీ అధిష్టానాన్ని నమ్మించి మోసం చేశాడనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా ముందుకు వెళ్తున్నట్లు కనబడుతుంది. ఒక ప్లాన్ ప్రకారం బీఆర్ఎస్ లోని ముఖ్య నేతలు బయటికి వెళ్లేలా చేసి ఆ తర్వాత కడియం శ్రీహరి తన కూతురుతో కలిసి కారు దిగాడని విస్తృతంగా ప్రచారం చేస్తున్నట్లు స్పష్టం అవుతుంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ లోని ముఖ్య నేతలు పలువురు కడియం తీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఆయన మోసకారి, దళిత వ్యతిరేకి అని విరుచుకుపడుతున్నారు. మొత్తానికి వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలవబోతున్న కడియం శ్రీహరి కూతురు కావ్యను ఓడించడమే టార్గెట్ గా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో కడియం శ్రీహరి, కావ్య తమ పార్టీలో చేరడంపై కాంగ్రెస్ లోనూ అసంతృప్తి నెలకొంది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలోని మాదిగ సామాజిక వర్గం నేతలు కడియం చేరికను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇది ఇలా ఉంటే బి ఆర్ ఎస్ లో కడియం శ్రీహరి వల్లే తాను బీఆర్ఎస్ లో ఎమ్మెల్యేగా ఓడిపోయానని వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సోమవారం ఓ సమావేశంలో ప్రకటించడం చర్చనీయాంశమైంది. దీంతో ప్రస్తుతం కడియం పార్టీ మార్పు హాట్ టాపిక్ గా మారింది.

– అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

నా ఓటమికి కడియమే కారణం

- పార్లమెంట్ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురవేస్తాం
- వరంగల్ ఎంపీ అభ్యర్థి రమేష్

04

కేజ్రీవాల్ కు జ్యుడీషియల్ కస్టడీ

04

పలు ఆస్పత్రుల్లో డిప్యూటీ డీఎంహెచ్వో తనిఖీలు

03

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

కడియం.. టార్గెట్..!

- రాజకీయంగా ఆయన్ను ఓడించడమే లక్ష్యంగా బీఆర్ఎస్ అడుగులు
- బీఆర్ఎస్ ను మోసం చేశాడని ప్రజల్లోకి తీసుకెళ్లే పనిలో గులాబీ దళం
- వ్యూహాత్మకంగా బీఆర్ఎస్ నుంచి ముఖ్య నేతలు వెళ్లేలా చేశాడని ప్రచారం
- కడియం కాంగ్రెస్ లో చేరడంపై హస్తం పార్టీలోనూ అసంతృప్తి సెగలు
- శ్రీహరి వల్లే ఓడానన్న బీజేపీ అభ్యర్థి అరూరి
- వరంగల్ లోక్ సభ స్థానంలో ఆసక్తి రేపుతున్న పరిణామాలు

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి:

పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని వరంగల్ లోక్ సభ స్థానం పరిధిలో రాజకీయంగా చోటు చేసుకుంటున్న పరిణామాలు ఆసక్తి రేపుతున్నాయి. తాజాగా స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి ఓటమే లక్ష్యంగా బీఆర్ఎస్ పావులు కదుపుతోంది. బీఆర్ఎస్ పార్టీ అధిష్టానాన్ని నమ్మించి మోసం చేశాడనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా ముందుకు వెళ్తున్నట్లు కనబడుతోంది. ఒక ప్లాన్ ప్రకారం బీఆర్ఎస్ ముఖ్య నేతలు బయటికి వెళ్లేలా చేసి ఆ తర్వాత కడియం శ్రీహరి తన కూతురుతో కలిసి కారు దిగాడని విస్తృతంగా ప్రచారం చేస్తున్నట్లు స్పష్టం అవుతుంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ లోని ముఖ్య నేతలు పలువురు కడియం తీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఆయన మోసకారి, దళిత వ్యతిరేకి అని విరుచుకుపడుతున్నారు. మొత్తానికి వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలవబో తున్న కడియం శ్రీహరి కూతురు కావ్యను ఓడించడమే టార్గెట్ గా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో కడియం శ్రీహరి, కావ్య తమ పార్టీలో చేరడంపై కాంగ్రెస్ లోనూ అసంతృప్తి నెలకొంది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలోని మాదిగ సామాజిక వర్గం నేతలు కడియం చేరికను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇది ఇలా ఉంటే బి ఆర్ ఎస్ లో కడియం శ్రీహరి వల్లే తాను బీఆర్ఎస్ లో ఎమ్మెల్యేగా ఓడిపోయానని వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సోమవారం ఓ సమావేశంలో ప్రకటించడం చర్చనీయాంశమైంది. దీంతో ప్రస్తుతం కడియం పార్టీ మార్పు హాట్ టాపిక్ గా మారింది.

- రాజకీయ దుమారం

బీఆర్ఎస్ లో కీలక భూమిక వహించిన స్టేషన్ గణపురం ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, ఆయన కూతురు కావ్య ఐదు రోజుల క్రితం బీఆర్ఎస్ పార్టీని వీడటం, బీఆర్ఎస్ అభ్యర్థిగా తాను బరి నుంచి విరమించు కుంటున్నట్లు ఆయన కూతురు కడియం కావ్య ప్రకటించడం, కారు దిగిన తండ్రీ కూతురు కలిసి శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. ఈ పరిణామా లతో పొలిటికల్ వాతావరణం ఒక్కసారిగా హీటెక్కింది. కడియం కావ్యను వరంగల్ లోక్ సభ స్థానం నుంచి తమ పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత ఆమె విరమించుకుం టున్నట్లు ప్రకటించి కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని బీఆర్ఎస్ అధిష్టానం తీవ్రంగా పరిగణిస్తుంది. ఇప్పటికీ బీఆర్ఎస్ లోని కొందరు కడియం శ్రీహరి కావ్య గులాబీ పార్టీ వీడి కాంగ్రెస్ లో చేరడాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు. ఈ నేపథ్యంలో కడియం టార్గెట్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వరంగల్ లోక్ సభ స్థానం నుంచి బరిలో నిలవబోతున్న ఆయన కూతురు కడియం కావ్యను ఓడించడమే లక్ష్యంగా గులాబీ సైన్యం ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తుంది. కడియం శ్రీహరి బీఆర్ఎస్ ను వీడటానికి ముందు వరంగల్ లోక్ సభ స్థానం పరిధిలో బీఆర్ఎస్ లోని మాదిగ సామాజిక వర్గానికి చెందిన ముఖ్య నేతలు కారు దిగారు. వీరిలో మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య, బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే రమేష్, వరంగల్ సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ ఉన్నారు. తాడికొండ రాజయ్యకు కొద్ది నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్ ఘనపురం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిత్వం దక్కలేదు. ఆయన స్థానంలో బీఆర్ఎస్ అధిష్టానం కడియం శ్రీహరికి అభ్యర్థిత్వం కేటాయించింది. సెట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న తనను పక్కనపెట్టి కడియం శ్రీహరికి పార్టీలో పెద్దపీట వేయటం, స్టేషన్ ఘనపురం నుంచి శ్రీహరికి టికెట్ ఇవ్వటం పట్ల అసంతృప్తితో రగిలిపోయిన తాటికొండ రాజయ్య ఇటీవల బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూడా కలిశారు. వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ వరంగల్ లోక్ సభ స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేయాలని ఆశించారు. పలు సందర్భాల్లో తాను వరంగల్ నుంచి బీఆర్ఎస్ అధిష్టానాన్ని టికెట్ కోరుతున్నట్లు రమేష్ చెప్పారు. చివరకు నాటకీయ పరిణామాల మధ్య అరూరి రమేష్ బీఆర్ఎస్ పార్టీని వీడి బీజేపీలో చేరారు. ఆ తర్వాత కొద్ది రోజులకు బీఆర్ఎస్ కు చెందిన సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్ కారు దిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. దయాకర్ కూడా వరంగల్ లోక్ సభ స్థానం నుంచి బీఆర్ఎస్ టికెట్ ఆశించారు. పార్టీ అధిష్టానం తనకు గుర్తింపు ఇవ్వడం లేదని ఆయన కారు దిగారు. హస్తం పార్టీ కండువా కప్పుకున్న దయాకర్ కూడా వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వం ఆశించారు. ఆరూరి రమేష్ బీజేపీలో, దయాకర్ కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ముందే బీఆర్ఎస్ అధిష్టానం వరంగల్ లోక్ సభ స్థానం నుంచి తమ పార్టీ అభ్యర్థినిగా కడియం శ్రీహరి కూతురైన కడియం కావ్యను ప్రకటించింది. ఈ క్రమంలో అనూహ్యంగా కడియం శ్రీహరి బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పటం, అభ్యర్థిగా తాను విర మించుకుంటున్నట్లు కావ్య ప్రకటించడం, తండ్రి కూతురు కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరటం చక చకా జరిగిపోయాయి. మొత్తానికి కడియం ఎపిసోడ్ రాజకీయంగా దుమారం రేపిందని చెప్పవచ్చు.

- విమర్శల దాడి

కడియం శ్రీహరి కారు దిగి కాంగ్రెస్ పార్టీలో చేరటాన్ని సీరియస్ గా తీసుకుంటున్న బీఆర్ఎస్ అధిష్టానం కడియం శ్రీహరిపై విమర్శల దాడికి దిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరడా నికి ముందు కడియం శ్రీహరి హైదరాబాదులో తన అనుచ రులతో నిర్వహించిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఆరూరి వద్దంటేనే కావ్యకు బీఆర్ఎస్ అధిష్టానం టికెట్ ఇచ్చిందని పేర్కొన్నారు. ఆ తర్వాత బీఆర్ఎస్ నుంచి కడియం శ్రీహరిపై ముఖ్య నేతల విమర్శలు మొదల య్యాయి. సోమవారం హనుమకొండలోని కేవీఎన్ ఫంక్షన్ హాల్ లో వరంగల్ లోక్ సభ నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం జరిగింది. సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు హాజరైన ఈ సమావే శంలో పాల్గొన్న వరంగల్ లోక్ సభ నియోజకవర్గం పరిధి లోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నేతలు కడియం శ్రీహరిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సమావేశంలో ప్రసంగిం చిన ప్రతి ఒక్కరు కడియం శ్రీహరి బీఆర్ఎస్ పార్టీకి మోసం చేశాడని, ఆయన దళిత ద్రోహి అని మండిపడ్డారు. కడియం శ్రీహరికి బీఆర్ఎస్ అధిష్టానం పార్టీలో ఎక్కడ కూడా తక్కువ చేయలేదని, ఆయన ఒక పథకం ప్రకారం వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని మాదిగ సామాజిక వర్గానికి చెందిన బీఆర్ఎస్ ముఖ్య నేతలు తాటికొండ రాజయ్య, ఆరూరి రమేష్, పసునూరు దయాకర్ వంటి వాళ్లను బయటకు వెళ్లేలా చేసి, తన కూతురు కావ్యకు టికెట్ ప్రకటింప చేసుకున్న తర్వాత బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరారని ధ్వజమెత్తారు. మూడు నెలల ముందు నుంచే కడియం శ్రీహరి కాంగ్రెస్ పెద్దల టచ్ లోకి వెళ్లి బీఆర్ఎస్ పార్టీని దెబ్బతీయడానికి కుట్ర చేశాడని, ఆరూరి రమేష్, పసునూరి దయాకర్, తాడికొండ రాజయ్య వంటి నేతలు బీఆర్ఎస్ ను వీడటానికి కడియం శ్రీహరి కారణమని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కడియం శ్రీహరి కూతురు కావ్యను ఓడిస్తామని కొందరు నేతలు ప్రకటించారు. కడియం శ్రీహరి బీఆర్ఎస్ పార్టీకి చేసిన మోసాన్ని ప్రజలకు వివరం చాలని పార్టీ శ్రేణులకు నేతలు పిలుపు ఇచ్చారు. ఇదే సమయంలో టీఆర్ఎస్ లోని మాజీ ఎమ్మెల్యే రసమయ బాలకిషన్ వంటి నేతలు కూడా కడియం శ్రీహరిపై సోమవారం నిప్పులు జరిగారు. కడియం శ్రీహరిని దళిత ద్రోహిగా అభివర్ణించారు. సోమవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం బీజేపీ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిం చిన మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ కూడా కడియం శ్రీహరి వల్లే తాను ఓడిపోయానని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోనూ మాదిగ సామాజిక వర్గానికి చెందిన పలువురు ముఖ్య నేతలు కడియం శ్రీహరి కాంగ్రెస్ లో చేరటంపై అసంతృ ప్తితో రగలిపోతున్నారు. ఇక ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ కడియం శ్రీహరిపై విమర్శలు గుప్పించారు. ఈ పరిణామాలు రాజకీయంగా పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరికి కలిసి వస్తాయనేది ప్రస్తుతం జిల్లాలో చర్చనీయమైంది.

మలుపులు తిరుగుతున్న ఫోన్ ట్యాపింగ్

- రాజకీయ నేతల ప్రమేయంపై ఆందోళన
- రఘునందన్ రావు, కోమటిరెడ్డి డబ్బులు సీజ్
- ప్రభాకర్ రావు ఆదేశాలతోనే ట్యాపింగ్
- రాధాకిషన్ రావు రిమాండ్ రిపోర్టులో కీలక విషయాలు

అక్షర దర్బార్, హైదరాబాద్ : ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. తవ్వినా కొద్దీ కొత్త కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటి వరకు కొంత మంది అధికారుల పేర్లు తెరపైకి రాగా, తాజాగా ఈ వ్యవ హారంలో రాజకీయ నేతల ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది. నేతల పేర్లు బయటకు వస్తే ట్యాపింగ్ కేసు ఎటు దారితీ స్తుందోననే ఆందోళన వారిలో ఆందోళన కలిగిస్తోంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏ4గా ఉన్న టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు రిమాండ్ రిపోర్టులో కీలక విషయాలు బయటపడ్డాయి. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఆదేశాలతోనే ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు రాధాకిషన్ రావు పేర్కొన్నారు. భవ్య సిమెంట్ యజమాని ఆనంద్ ప్రసాదుకు చెందిన రూ.70 లక్షలు సీజ్ చేసినట్లు అంగీక రించారు. దుబ్బాక ఉపఎన్నికల సమయంలో రఘునందన్ రావు, అతడి బంధువుల వద్ద కోటి రూపాయలు పట్టుకుని సీజ్ చేసినట్లు తెలిపారు. మునుగోడు ఉపఎన్నికల్లో కోమటి రెడ్డికి సంబంధించిన రూ.3.50 కోట్లు సీజ్ చేసినట్లు వెల్ల డించారు. కొందరు అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి ఇవన్నీ చేసినట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం టాస్క్ ఫోర్స్ బృందం పనిచే యగా, ఈ బృందానికి మాజీ ఐపీఎస్ వాహనాలు సమకూ ర్చినట్లు పోలీసులు విచారణలో తెలుసుకున్నారు. రాధాకిషన్ రావును 10రోజులు కస్టడీకి ఇవ్వాలని నాంపల్లి కోర్టులో పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. స్వీకరించిన నాంపల్లి కోర్టు, కౌంటర్ దాఖలు చేయాలని రాధాకిషన్ రావు న్యాయవాదిని ఆదేశించింది. టెలిగ్రాఫ్ యాక్ట్ మెమోను సైతం పోలీసులు దాఖలు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ప్రణీత్ రావు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్ స్వీకరించిన కోర్టు తిరిగి రేపటికి వాయిదా వేసింది. రాధాకిషన్ రావు విచారించిన తర్వాత రాజకీయ నేతలకు నోటీసులు ఇవ్వడానికి దర్యాప్తు బృందం సిద్ధమైనట్లు తెలిసింది. ఇప్పటికే కస్టడీకి తీసుకున్న భుజంగరావు, తిరు పతన్నలను నాలుగో రోజు విచారించారు. ఈ విచారణలో పోలీసులకు విస్తుపోయే విషయాలు తెలిశాయి. ఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీ నాయకుల ఫోన్లపై ప్రణీత్ రావు నిఘా పెట్టి ఆ సమాచారాన్ని రాధాకిషన్ రావుకి అందజేసి నట్లు పోలీసులు గుర్తించారు. అదే సమయంలో పోలీసు వాహనాల్లో పెద్దఎత్తున నిధులు తరలించినట్లు ఫోన్ ట్యాపింగ్ నిందితులు అంగీకరించినట్లు తెలుస్తోంది. ట్యాపింగ్ వ్యవహారంపై విచారణ జరుపుతుండగానే హవాలా ఉదంతం వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ప్రణీత్ రావు, అతడి బృందం ప్రజాప్రతినిధుల, పలువురు హవాలా వ్యాపారుల, ప్రముఖ వ్యాపారుల ఫోన్లపై నిఘా పెట్టినట్లు పోలీసులు తెలుసుకున్నారు. నిందితుల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా పలువురు వ్యాపారు లకు, నేతలకు విచారణ అధికారులు నోటీసులు ఇవ్వనున్నట్లు తెలిసింది.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక
వరంగల్
సోమవారం
01.04.2024

మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపారి

ధాన్యం కొనుగోళ్లకు 144 కేంద్రాలు ఏర్పాటు..

ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి

అక్షర దర్బార్, ములుగు : రైతులు పండించిన ధాన్యం పూర్తిస్థాయిలో కొనుగోలు చేసేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేశామని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం ఏటూరునాగారం ఆకుల వారి గణపురంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జీతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ఏటూరునాగారం మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోళ్లపై శిక్షణ తరగతులకు హాజరై మాట్లాడారు. ములుగు జిల్లా వ్యాప్తంగా 144 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గ్రేడ్ ఏ రకం వరి ధాన్యానికి రూ.2,203, సాధారణ రకం వరి ధాన్యానికి రూ.2,183 మద్దతు ధర ప్రభుత్వం చెల్లిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై మేనేజర్ రాంపతి, డీఏవో విజయ్ చంద్ర , డీసీవో సర్దార్ సింగ్, గిరిజన సహకార సంస్థ మేనేజర్ దేవా, ఎమ్మార్వో జగదీశ్వర్ పాల్గొన్నారు

వాటర్ ప్యూరిఫైయర్ ను అందజేస్తున్న శ్రీనివాసరావు

పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ అందజేత..

అక్షర దర్బార్, పరకాల : నడికూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రభాత్ అగ్రి బయోటెక్ లిమిటెడ్ సేల్స్ ఆఫీసర్ ఏండీ శ్రీనివాసరావు సుమారు రూ.15 వేల విలువైన వాటర్ ప్యూరిఫైయర్ ను విరాళంగా ఇచ్చినట్లు హెచ్ఎం హనుమంతరావు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సయ్య, దొంతుల శ్రీనివాస్, శివ చేతన్, తిరుపతయ్య, రజిత, అశోక్ పాల్గొన్నారు.

బీజేపీ పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శిగా విజయ్ కుమార్

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణ శాఖ బీజేపీ ప్రధాన కార్యదర్శిగా కుక్కల విజయ్ కుమార్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. తనకు అవకాశం కల్పించిన పరకాల పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి, పరకాల కంటెస్ట్ ఎమ్మెల్యే కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హుజురాబాద్ నియోజకవర్గ ప్రబారి పెసర్ విజయచందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిరంగి సంతోష్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోండి

వరంగల్ కలెక్టర్ పి. ప్రావీణ్య

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: ఎన్నికల శిక్షణను ఎన్నికల సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ప్రావీణ్య పేర్కొన్నారు. లోకసభ ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రిసైడింగ్ ,అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ఎల్బీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ శిబిరాన్ని సోమవారం కలెక్టర్ సందర్శించారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్లయిన వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, వరంగల్ పశ్చిమ, పరకాల, స్టేషన్ ఘన్ పూర్, పాలకుర్తి, భూపాలపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ల అధికారులకు ఏప్రిల్ 6 వరకు తొలి విడత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎన్నికల సంఘం రూపొందించిన నియమావళిపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నేడు హాజరుకాని అధికారులు మరుసటి రోజు హాజరు కావాలని లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి బాలకృష్ణ, తహశీల్దార్ నాగేశ్వర్ రావు, కుడా పీవో అజిత్ రెడ్డి, మాస్టర్ ట్రైనీ కృష్ణ, శ్రావణ్ కుమార్, కనకయ్య, వాసు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ శిభిరాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ పి. ప్రావీణ్య

సమావేశంలో మాట్లాడుతున్న బాబూమోహన్

బీజేపీకి వెట్టి చాకిరి చేశా..

- వరంగల్ ఎంపీ బరిలో ఉంటా..
- ప్రజాశాంతి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బాబూ మోహన్

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిది: బీజేపీకి వెట్టి చాకిరి చేశానని, కాషాయ పార్టీలో తనకు గుర్తింపు లభించలేదని ప్రజాశాంతి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బాబు మోహన్ వాపోయారు. వరంగల్ కు వచ్చిన ఆయన సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. బీజేపీని వీడి ప్రజాశాంతి పార్టీలో చేరిన రోజే పార్టీ వ్యవస్థాపకుడు కేఏ పాల్ తనను వరంగల్ ఎంపీ అభ్యర్థిగా ఎంపిక చేశారని చెప్పారు. పార్టీ మారుతున్నట్లు వస్తున్న వదంతులను ఎవరూ నమ్మొద్దని స్పష్టం చేశారు. తాను పుట్టి పెరిగింది ఇక్కడేనని, బాల్యమంతా వరంగల్ లోనే గడిపానని, ఇక్కడి ప్రజలకు తనకు ఎంతో అనుబంధం ఉందన్నారు. వరంగల్ ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు వస్తున్నట్లు పేర్కొన్నారు. 25 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నానని, ఏ మచ్చ కూడా లేదని వివరించారు.

వరంగల్ ఎంపీ కాంగ్రెస్ టికెట్ దొమ్మటి సాంబయ్యకే ఇవ్వాలి

అక్షర దర్బార్, పరకాల : వరంగల్ పార్లమెంట్ టికెట్ దొమ్మటి సాంబయ్యకే ఇవ్వాలని పరకాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ దళిత సంఘం నాయకులు పట్టణ మాజీ కౌన్సిలర్ బొచ్చు దిలీప్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. మంగళవారం దళిత సంఘం నాయకులు పరకాల ఆర్డీవో కార్యాలయం నుంచి ఆర్టీసీ డిపో వరకు బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం దగ్గర ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా బొచ్చు దిలీప్ మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ టికెట్ దొమ్మటి సాంబయ్యకు ఇస్తే గెలిపించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సోనియమ్మకు బహుమతిగా ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గోవిందు సురేష్, చొచ్చు జితేందర్, మడికొండ లలిత, బొచ్చు చిన్ని, బొట్ల ప్రభాకర్, బొచ్చు సుగుణాకర్, మడికొండ రవి, గోవిందు రాజేందర్, గోవిందు ప్రకాష్, మేకల దేవేందర్, ఏకు రమేష్, దుప్పటి రాజేష్ పాల్గొన్నారు.

బైక్ ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

ఆస్పత్రుల్లో ఆకస్మిక తనిఖీ..

నర్సంపేట, అక్షర దర్బార్ : పట్టణ కేంద్రంలోని పలు ఆసుపత్రులను డిప్యూటీ డీఎంఎచ్వో డాక్టర్ ప్రకాశ్ సోమవారం తనిఖీ చేశారు. కాగా, ఆసుపత్రి అనుమతి ఒకరి పేరుపై ఉండగా, నిర్వహణ మరొకరి పేరుతో ఉండడాన్ని డిప్యూటీ డీఎంహెచ్వో గుర్తించి, హెచ్చరించారు. అనుమతి ధ్రువ పత్రాలను ఎప్పటికప్పుడు సరిచేసుకోవాలని ఆయన సూచించారు. కేర్, త్రినాథ్, శ్రీ రక్ష, గంగ ఆస్పత్రులను తనిఖీ చేశారు. అదే విధంగా జననీ నర్సింగ్ హోం, శశి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులను తనిఖీ చేశారు. తనిఖీల్లో అరుణ్ చంద్ర, ఆచార్య ప్రతి, మార్త తదితరులు పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్వో ప్రకాష్

ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ వాయిదా..

అక్షర దర్బార్, మహబూబ్ నగర్ : మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల కౌంటింగ్ వాయిదా పడింది. మంగళవారం జరగాల్సిన లెక్కింపు వాయిదా వేయాలని జిల్లా కలెక్టర్ కు ఈసీ ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో కౌంటింగ్ చేయవద్దంటూ ఈసీ ఆదేశాలు ఇచ్చింది. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు పార్లమెంట్ ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ఈ నిర్ణయిం తీసుకున్నారు. జూన్ 2న కౌంటింగ్ చేయనున్నారు.

రేపు విద్యుత్ కు అంతరాయం..

నర్సంపేట,అక్షర దర్బార్: నర్సంపేట పట్టణ కేంద్రంలో మంగళవారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఏఈ శ్రీధర్ తెలిపారు. ఎన్జీవోస్ కాలనీ, సర్వాపురం, సాయి నగర్, రాజీవ్ నగర్, ఎస్సీ కాలనీ, ద్వారక పేట రోడ్డు, పెండెం కట్టయ్య బజార్ ప్రాంతాల్లో లైన్ మెయింటనెన్స్ కారణంగా సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు. ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

కేజ్రీవాల్ కు జ్యుడీషియల్ కస్టడీ

అక్షర దర్బార్ ఢిల్లీ ప్రతినిధి : ఢిల్లీ లిక్కర్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు ఏప్రిల్ 15 వరకు జ్యూడిషియల్ కస్టడీ విధిస్తూ రౌస్ అవెన్యూ కోర్టు సోమవారం ఉత్తర్వులిచ్చింది. దీంతో ఆయనను తిహార్ జైలుకు తరలించనున్నారు. మార్చి 21న అరెస్టయిన కేజ్రీవాల్ కు తొలుత ఏడు రోజులు, ఆ తర్వాత నాలుగు రోజుల పాటు ఈడీ కస్టడీకి న్యాయస్థానం అప్పగించింది. తాజాగా ఆ గడువు ముగియడంతో సోమవారం అధికారులు కేజ్రీవాల్ ను సీబీఐ కోర్టులో హాజరుపరిచారు. విచారణకు సీఎం కేజ్రీవాల్ సహకరించడం లేదని, దర్యాప్తును తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఈడీ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపించారు. కొన్ని రోజుల తర్వాత కేజ్రీవాల్ ను మళ్లీ కస్టడీలోకి తీసుకుంటామని, అప్పటివరకు జ్యుడీషియల్ కస్టడీ విధించాలని కోరారు. ఇందుకు అంగీకరించిన కోర్టు 15 రోజులు జ్యుడీషియల్కస్టడీ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

విచారణ సందర్భంగా మద్యం కేసు నిందితుడు విజయ్ నాయర్ గురించి కేజ్రీవాల్ ను ప్రశ్నించామని ఈడీ తెలిపింది. అందుకు జవాబుగా, విజయ్ తనకు రిపోర్ట్ చేయలేదని, మంత్రి అతిషికి రిపోర్ట్ చేశారని కేజ్రీవాల్ చెప్పారని ఈడీ పేర్కొంది. తన క్యాంపు కార్యాలయంలో ఎవరున్నారు అనేది కూడా తెలియని విధంగా కేజ్రీవాల్ సమాధానాలు చెప్పారని కోర్టుకు వివరించింది. ఈ కేసుతో ముడిపడి ఉన్న వివిధ వాట్సాప్ చాట్లను చూపించి వాటిపై ప్రశ్నలు అడిగినా కేజ్రీవాల్ ఏమీ చెప్పలేదని ఈడీ పేర్కొంది. కేజ్రీవాల్ ఉద్దేశపూర్వకంగానే ఆయన డిజిటల్ పరికరాల పాస్వర్డులను తమకు అందించడం లేదని న్యాయస్థానానికి తెలియజేసింది. తనతో పాటు జైలుకు 'భగవద్గీత', 'రామాయణం', నీర్జా చౌదరి రచించిన 'హౌ పీఎం డిసైడ్స్' పుస్తకాలను తీసుకెళ్లడానికి కోర్టును కేజ్రీవాల్ అనుమతి కోరారు. అందుకు న్యాయస్థానం అంగీకరించింది. మరోవైపు ఈడీ కస్టడీలో నుంచి కేజ్రీవాల్ ప్రభుత్వ సంబంధిత ఆదేశాలను జారీ చేయడాన్ని అపాలంటూ సూర్జిత్ సింగ్ యాదవ్ వేసిన పిటిషన్ను ఢిల్లీ హైకోర్టు పరిశీలించింది. దీన్ని పరిశీలించిన న్యాయస్థానం కేజ్రీవాల్ కేసును విచారిస్తున్న దిగువ కోర్టు దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లాలని ఈడీకి సూచించింది.

కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే..

- కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలి
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్ రేగొండ : కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం రేగొండ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య అధ్యక్షతన రేగొండలో కార్యకర్తలతో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ప్రతీ కార్యకర్త సమన్వయంతో పని చేసి కాంగ్రెస్ గెలుపు కోసం పనిచేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందాయని గుర్తు చేశారు. వరంగల్ ఎంపీ అభ్యర్థికి భూపాలపల్లి జిల్లా నుంచి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని కోరారు. అనంతరం పొనగల్లు మాజీ సర్పంచ్ గంపల భాస్కర్, లింగాల గ్రామానికి చెందిన మామిడిశెట్టి రత్నాకర్, కొనరి శ్రీనివాస్, మొర్రి ఓదెలు, మొర్రి సారయ్య, ఆకుల సాంబయ్య, సుధాకర్, సారయ్య, రాజుమొగిలి కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి, నాయకులు గుటోజు కిష్టయ్య, కోటంచ ఉత్సవ కమిటీ చైర్మన్ ముల్కనూరి భిక్షపతి, మోడెం ఉమేష్ గౌడ్, గండి తిరుపతి, తిరుమలగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

నా ఓటమికి కడియమే కారణం

- పార్లమెంట్ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురవేస్తాం
- వరంగల్ ఎంపీ అభ్యర్థి రమేష్

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి : అసెంబ్లీ ఎన్నికల్లో తన ఓటమికి కడియం శ్రీహరే కారణమని బీజేపీ వరంగల్ ఎంపీ అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు క్యాంపు కార్యాలయంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బూత్ అధ్యక్షులు, కార్యకర్తలతో సన్నాహక కమిటీ సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆరూరి మాట్లాడుతూ బీజేపీ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి విజయం సాధిస్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తన ఓటమికి కారణమైన కడియం శ్రీహరికి ప్రజలే బుద్ధి చెప్తారన్నారు. మూడోసారి మోడీ ప్రధాని కావడం ఖాయమన్నారు. ప్రదీప్ రావు మాట్లాడుతూ వేయి స్తంభాల గుడి పునర్నిర్మాణం చేపట్టామన్నారు. కరీంనగర్ నుండి వరంగల్ కు, వరంగల్ నుండి యాదాద్రికి ఫోర్ లైన్ జాతీయ రహదారి విస్తరణకు, స్మార్ట్ సిటీస్ మిషన్ ద్వారా వరంగల్ లో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు రూ.250 కోట్లు, హెరిటేజ్ సిటీ కింద వరంగల్ కు రూ.32 కోట్లు నరేంద్ర మోడీ ప్రభుత్వం మంజూరు చేసిందని చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, పార్లమెంట్ ప్రభారి మురళీధర్ గౌడ్, మాజీ శాసనసభ్యులు ధర్మారావు, వన్నాల శ్రీరాములు, ఎస్సీ

మాట్లాడుతున్న అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ప్రదీప్ రావు

మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, వంగాల సమ్మిరెడ్డి, వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ కుమార్, కో కన్వీనర్ అల్లం నాగరాజు, వరంగల్ తూర్పు అసెంబ్లీ కన్వీనర్ పొట్టి శ్రీనివాస్ గుప్తా, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..

అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండల కేంద్రంలో రుద్రమాదేవి గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఏపీఎం రమాదేవి సోమవారం ప్రారంభించారు. 'ఏ' గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2203, కామన్ గ్రేడ్ రూ.2183 చొప్పున ప్రభుత్వమే నేరుగా రైతుల ఖాతాలో జమ చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీసీ కుమారస్వామి, వీవో అధ్యక్షురాలు తాళ్లపెల్లి స్రవంతి, ముత్యం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను వినియోగించుకోవాలి

మల్లారం పంచాయతీ కార్యదర్శి చెలుకల రాజు యాదవ్

అక్షర దర్బార్, మల్హర్ : ప్రజలు ఉపాధిహామీ పథకాన్ని వినియోగించుకోవాలని మండలంలోని మల్లారం గ్రామపంచాయితీ కార్యదర్శి చెలుకల రాజు యాదవ్ కోరారు. సోమవారం గ్రామంలో ఉపాధి కూలీలకు అవగాహన కల్పించారు. మల్లారం, దబ్బగట్టు గ్రామాల ఉపాధి కూలీలకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 100 రోజుల పాటు ఉపాధిహామీ పనులు ప్రతి ఒక్కరికి

అవగాహన కల్పిస్తున్న పంచాయతీ కార్యదర్శి

నూతనంగా లభించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 1 నుంచి కూలీలకు ఉపాధి వేతనం రూ.272 నుండి రూ.300 వరకు పెరిగినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి ప్రకాష్ రావు, మేకల రాజయ్య, నేరేడకొమ్మ రాజేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ సుమలత పాల్గొన్నారు

మద్దతు ధర కోసమే కొనుగోలు కేంద్రాలు

అదనపు కలెక్టర్ సంధ్యారాణి

అక్షర దర్బార్, గీసుకొండ : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి కోరారు. సోమవారం గీసుగొండ మండలం ఊకల్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పంటలను దళారులకు అమ్మి మోసపోవొద్దని సూచించింది. ప్రభుత్వం వరి ధాన్యానికి మద్దతు ధర అందించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సంధ్యారాణి

అన్నారు. ధాన్యాన్ని ఆరబోసి 16 శాతం తేమతో కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉషా దయాల్, డీఆర్డీవో కౌసల్యదేవి, సహకార శాఖ జిల్లా అధికారి సంజీవ్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రసాద్ రావు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

రైతు బంధు పేరుతో కేసీఆర్ నిధులు మింగేశాడు

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి : రైతుబంధు పేరుతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భారీ స్కాముకు పాల్పడ్డాడని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తీవ్ర ఆరోపణలు చేశారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కవిత జైలుకు వెళ్ళాక కేసీఆర్ మతిస్థిమితం కోల్పోయాడన్నారు. కుంభకర్ణుడిలా నిద్రించి లేచిన కేసీఆర్ ప్రజలను మోసం చేయడానికే ఆదివారం దేవరుప్పుల పర్యటన చేశాడని విమర్శించారు. రైతులను మోసం చేసిన పాపం కేసీఆర్ దే అని అన్నారు. కేసీఆర్ చేసిన తప్పులను రేవంత్ రెడ్డి సరి చేస్తూ వస్తున్నారని వివరించారు.

రవీందర్ రావును సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పార్టీ విధేయతకు కేరాఫ్ రవీందర్ రావు

- డీసీసీ అధికార ప్రతినిధిగా నియామకం
- సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

నర్సంపేట, అక్షర దర్బార్: పార్టీ విధేయతకు కేరాఫ్ తక్కళ్ళపల్లి రవీందర్ రావు అని,అందుకే పార్టీ అధికారంలోకి రాగానే పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా నియామకం పొందారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ అన్నారు. డీసీసీ అధికార ప్రతినిధిగా నియామకమైన రవీందర్ రావును పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సాంబయ్య, విజయ్ కుమార్, మసూద్, రమేష్, నాగేశ్వర్, రతన్, అయూబ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ది కొత్త నాటకం

బీఆర్ఎస్ పై ధ్వజమెత్తిన మంత్రి కొండా సురేఖ

సమావేశంలో మాట్లాడుతున్న మత్రి కొండా సురేఖ

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి : పంట పొలాల సందర్శన పేరుతో కేసీఆర్ కొత్త నాటకానికి తెర తీసాడని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గతంలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడితే వారికి ఎందుకు ఆర్థిక సహాయం చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 5 గ్యారెంటీలను అమలు చేశామన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కవిత మద్యం కేసులో జైలులో ఉందని, ఫోన్ ట్యాపింగ్ చేసి సినీ హీరోయిన్ లను మాజీ మంత్రి కేటీఆర్ బెదిరించాడని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ని విమర్శించే హక్కు కేసీఆర్ కు లేదన్నారు. ఎన్నికలు వచ్చాయి కాబట్టే కేసీఆర్ ఫాంహౌస్ నుంచి బయటకు వచ్చాడని ఎద్దేవ చేశారు. ఎక్కువ ధరకు విద్యుత్ కొనుగోలు చేసిన ఘనత గులాబి పార్టీకే దక్కుతుందన్నారు. నిర్మాణ దశలోనే కాళేశ్వరం ప్రాజెక్ట్ దెబ్బతిన్నదని, దీన్ని రూపొందించింది కేసీఆర్ అని విమర్శించారు. కేసీఆర్ కూడా జైలుకు వెళ్లే పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. సమావేశంలో కొండా మురళీ, కడియం కావ్య పాల్గొన్నారు. అంతకు ముందు కాంగ్రెస్ లో చేరిన కడియం శ్రీహరి, కడియం కావ్య కొండా దంపతులను, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజును కలిశారు.

ఎన్నికల విధులను పారదర్శకంగా నిర్వహించాలి

- రాత్రి 10 వరకే మద్యం దుకాణాలు
- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలే..
- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

సమావేశంలో మాట్లాడుతున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి : పోలీస్ అకారులు, సిబ్బంది పార్లమెంట్ ఎన్నికల్లో పారదర్శకంగా పని చేయాలని వరంగల్ పోలీస్ కమిషన్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. వరంగల్ కమిషనరేట్ అధికారుల పనితీరుపై సీపీ సోమవారం నెలవారీ నేర సమీక్షా సమావేశం, ఎన్నికల నిర్వహణపై సెంట్రల్, ఈస్టు జోన్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా స్టేషన్ల వారీగా పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను తక్షణమే పరిష్కరించాలని, నిందితులను పట్టుకొనేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని అన్నారు. నేరస్తుడికి శిక్షపడే విధంగా దర్యాప్తు చేయాలని సూచించారు. రాత్రి పదిగంటల వరకు మద్యం దుకాణాలను మూసివేయించాలని ఆదేశించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించాలని అన్నారు. సమావేశంలో డీసీపీలు రవీందర్, అబ్దుల్ బారీ, ట్రైనీ ఐపీఎస్ అధికారులు అంకిత్, శుభంనాగ్, అదనపు డీసీపీ రవి, ఏసీపీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

మాట తప్పిన రేవంత్ రెడ్డి

- రుణ మాఫీ చేయలే.. రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయలే
- కడియం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి
- కాంగ్రెస్ పై నిప్పులు చెరిగిన మాజీ మంత్రి హరీష్ రావు


మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీష్ రావు

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి : ఎన్నికల ముందు ఇచ్చిన మాటలను రేవంత్ రెడ్డి నిలబెట్టుకోలేదని, కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలు చేయలేదని రాష్ట్ర ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్ రావు నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశం సోమవారం హనుమకొండలో జరిగింది. ఈ సమావేశంలో హరీష్ రావుతో పాటు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు వినయ్ భాస్కర్, నరేందర్, సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ బండా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. హరీష్ రావు మాట్లాడుతూ రైతులకు రుణ మాఫీ చేయలేదు, రైతు బంధు వేయలేదన్నారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల వీడియోలను ప్రదర్శించారు. హామీలు నెరవేరుస్తే కాంగ్రెస్ వేయండి లేదంటే కారుకు ఓటేయ్యండని కోరారు. నీతులు చెప్పిన కడియం ఈ వయసులో పార్టీ మారడం నైతిక విలువల దిగజారాయనడానికి నిదర్శనమన్నారు. వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దయకర్ రావు మాట్లాడుతూ టీడీపీ ఉన్నప్పుడు ఎన్ టీఆర్ కు కడియం శ్రీహరి టికెట్ ఇవ్వాలనే ఉద్దేశం లేదు కానీ నేనే చొరవ తీసుకుని ఇప్పించానని గుర్తు చేశారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కడియం దుర్మార్గుడు, అహంకారి అని ధ్వజమెత్తారు. స్టేషన్ ఘనపురానికి వస్తే ప్రజలు చెప్పుతో కొట్టేలా ఉన్నారన్నారు. మూడు నెలల కిందటే కాంగ్రెస్ లోకి వెళ్లడానికి కడియం కుట్ర పన్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ కడియం అని కన్నెర్ర చేశారు. డబ్బుల కోసమే రిజర్వాయర్ సృష్టించాడని ఆరోపించారు. కడియం దేవునూరులో భూమి ఎలా కొన్నాడో, హసుమకొండలో పెద్ద ఇల్లు ఎలా కట్టాడో, ఎక్కడెక్కడ భూములు, కాంట్రాక్టులు ఉన్నాయో స్టేషన్ ఘన్ పూర్ నియోజవర్గ ప్రజలందరికీ తెలుసని రాజేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. హనుమకొండలో ఇంటి కోసం కడియం దిగజారాడన్నారు. లేని లింగంపల్లి రిజర్వాయర్ ను సృష్టించి, కాంట్రాక్టర్ ఇచ్చిన డబ్బుతో పెద్ద ఇల్లు కట్టాడని ఆరోపించారు.

డోర్నకల్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ ఎన్నిక..

అక్షర దర్బార్, డోర్నకల్ : డోర్నకల్ నియోజకవర్గం ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా కిరణ్ (సాక్షి), కార్యదర్శిగా విష్ణు (టీవీ5) ఎన్నికయ్యారు.